## మెరుగైన వైద్యం అందించాలి

• డీఎంహెచ్‌వో కృష్ణ

కందూరు హెల్త్ సబ్‌సెంటర్‌లో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో కృష్ణ

మూసాపేట(అడ్డాకుల), మే 15 : ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో కృష్ణ సూచించారు. అడ్డాకుల మండలంలోని కందూరు సబ్ సెంటర్‌ను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్‌లో తల్లులు, పిల్లలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అదేవిధంగా ఏమైనా వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ధవాఖానలో అన్ని వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంటాయని, ప్రజలు ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట డాక్టర్ ప్రవళిక, సీహెచ్‌వో భాస్కర్, ఏఎన్‌ఎం గౌరి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## లారీ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

శాఖాపూర్ వద్ద బోల్తా పడిన లారీ

మూసాపేట(అడ్డాకుల), మే 15 : ఆలు గడ్డలతో వెళ్తున్న లారీ బోల్తా పడగా డ్రైవర్‌కు గాయాలైన ఘటన అడ్డాకుల మండలం శాఖాపూర్ శివారులోని జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగ్రా నుంచి బెంగుళూరుకు ఆలు గడ్డల లోడుతో వెళ్తున్న లారీ శాఖాపూర్ గ్రామ శివారు జాతీయ రహదారిపై వెళ్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు కాగా స్థానికులు అతడిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## ఎంవీఎస్ కళాశాలలో నూతన కోర్సులు

పాలమూరు, మే 15 : విద్యార్థులకు సమకాలిన సమాజ అవసరాల ఆధారంగా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అపారంగా ఉండాలని కమిషనర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం 2024-25 నుంచి బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ రిలేషన్ ఆపరేషన్స్, బీఎఫ్‌ఎస్ నైపుణ్యవృద్ధి కోర్సులను ప్రవేశపెట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మావతి తెలిపారు. బీఏలో హిస్టరీ, ఎకానమిక్, పొలిటికల్ సైన్స్ స్పెషల్, బీకాంలో ఫైనాన్స్, బీఎస్సీలో ఫార్మాలో మార్కెటింగ్ సేల్స్, బయోమెడికల్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కళాశాలలో కోర్సులకు అనుగుణంగా ప్రయోగశాలలు, మౌలిక వసతులు, విశాలమైన ప్రాంగణం, ఉద్యోగ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, జాబ్‌డ్రైవ్‌లు, కెరీర్ గైడెన్స్, క్రీడలు, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అదనపు కృత్యాలను కూడా విద్యార్థులకు అందిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించిన ఉమ్మడి జిల్లాలోని విద్యార్థులందరూ కళాశాలలో ప్రవేశపెట్టిన కొత్త కోర్సులలో అడ్మిషన్ పొందేందుకు దోస్త్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## ప్రాథమిక వైద్యంపై అవగాహన పెంచుకోవాలి

ఆర్ఎంపీలు, పీఎంపీలను ఉద్దేశించి మాట్లాడుతున్న వైద్యులు శరణ్ బసవ కట్టిమణి

నారాయణపేట టౌన్, మే 15 : గ్రామీణ వైద్య సేవకులు ప్రాథమిక వైద్యంపై అవగాహన పెంచుకోవాలని మహబూబ్‌నగర్‌కు వాసవి హాస్పిటల్(గ్యాస్ట్రో లివర్ అండ్ ఎండోస్కోపి) వైద్యులు శరణ్ బసవ కట్టిమణి అన్నారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా ఆలయం ప్రాంగణంలో గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కడుపు నొప్పి, జీర్ణ సంబంధిత సమస్యలు, లివర్ వ్యాధులు, పసిరికలు తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఎంపీలు, పీఎంపీలు నర్సింగరావు, జమీర్‌పాషా, ఖాసీం, వెంకట్రాములు, చింతల య్య, గోపాల్, నారాయణ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరం

దామరగిద్ద, మే 15 : మండలంలోని కానుకుర్తి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో 15 రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత క్రీడా శిక్షణ శిబిరం కొనసాగుతున్నది. ఈ సందర్భంగా వార్డు సభ్యులు దానప్పగౌడ్ శిక్షణ శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ విద్యతోపాటు ఆటలు అవసరమని ఆటల్లో రాణించి మంచి అవకాశాలు పొందవచ్చని సూచించారు. అనంతరం క్రీడాకారులకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట ప్ప, శంకర్, నగేశ్, మోనేశ్ పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు పోరాడాలి

నారాయణపేట, మే 15 : దేశంలో సమసమాజ స్థాపన కోసం పోరాడాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎంఎల్-మాస్‌లైన్) రాష్ట్ర నాయకులు కృష్ణ, జిల్లా కార్యదర్శి రాము అన్నారు. పట్టణంలోని భగత్ సింగ్ భవన్‌లో బుధవారం నిర్వహించిన పార్టీ రాజకీయ శిక్షణ తరగతులలో వారు మాట్లాడారు. దేశంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆధీనంలో ఉండాల్సిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వాళ్లకు అప్పనంగా అప్పజెబుతున్న పరిస్థితులు దేశంలో నెలకొన్నాయన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విచ్చలవిడిగా పెరిగిపోవడంతో రెక్కాడితే గాని డొక్కాడని ప్రజలు వాటిని కొనుగోలు చేయలేని పరిస్థితి దాపురించిందన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు కాశీనాథ్, యాదగిరి, కాశేశ్వర్, కిరణ్, సలీం, జయలక్ష్మి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# వానకాలం సాగుకు రెడీ..!

• జోరుగా వేసవి దుక్కులు
• వ్యవసాయ పనుల్లో రైతుల బిజీబిజీ

ఊట్కూర్, మే 15 : ఈ ఏడాది వానకాలం పంటలకు అనుకూలంగా ముందస్తు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేస్తుండడంతో రైతులు దుక్కులు దున్ని పోలాలను చదును చేసుకుంటున్నారు. ఇటీవల అడపోదడపో కురిసిన వర్షాలు సైతం రైతన్నలకు కలిసి రావడంతో ఆయా గ్రామాల్లో రైతులు తమ అనుకూలతను బట్టి ఎద్దుల నాగలి, ట్రాక్టర్ల సాయంతో పొలాలను దున్ని సాగుకు సిద్ధం చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో వచ్చే మిరుగు కార్తె వానకాలం సాగుకు అనుకూలం కావడంతో అన్ని గ్రామాల్లో దుక్కి దున్నే పనిలో రైతులు బిజీ బిజీ ఉన్నారు. ప్రధానంగా ఊట్కూర్ మండలంలో రైతులు నాలుగేండ్లుగా వరుసగా వానకాలంలో పత్తి పంట సాగు చేపట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. గత వానకాలంలో 40వేల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేయగా ఈ ఏ డాది సైతం అంతే మొత్తంలో సాగు చేసే అవకాశం ఉన్నది. పంట మార్పిడిలో భాగంగా ఆముదం, కందులు, పొద్దు తిరుగుడు పంటలను సాగు చేసేందుకు పొలాలను దుక్కి దున్ని సిద్ధం చేసుకుంటున్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆచితూచి పంటలు సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. జిల్లాలోని ఊట్కూరు, నర్వ, మక్తల్, దామరగిద్ద, ధన్వాడ, మద్దూర్, మాగనూర్ మండలాల్లో రైతులు ఇప్పటికే

ఊట్కూరు శివారులో ఎద్దుల సాయంతో పొలం దుక్కులు చేస్తున్న రైతు

పలుమార్లు వేసవి దుక్కులను పూర్తి చేసుకొని పంట సాగుకు రెడీ అయ్యారు. ప్రధానంగా రైతులు వ్యవసాయంలో శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవాలని, పచ్చిరొట్ట, పశువుల పేడ, వర్మీ కంపోస్టు ఎరువులను వాడాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఎర్రనేలలు, చెలుక పొలాల్లో పత్తిపంట సాగు చేపట్టే రైతులకు పంట దిగుబడి తగ్గి నష్టపోయే ప్రమాదం ఉంటుందని, రైతులు అనుకూలతను బట్టి ఆహార ధాన్యాలను పండించుకోవాలని సూచిస్తున్నారు. మరోపక్క రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రుణాలతోపాటు, పంట పెట్టుబడి సాయం అందించాలని కోరుతున్నారు. పంట సాగుకు అవసరమైన అన్ని రకాల ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను సబ్సిడీ ధరపై సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మార్కెట్‌కు పోటెత్తిన ఉల్లి

• క్వింటాకు గరిష్ఠంగా రూ.2,319

దేవరకద్ర, మే 15 : దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఉల్లిని విక్రయానికి తీసుకువచ్చారు. మార్కెట్‌కు 105క్వింటాళ్ల ఉల్లివిక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.2,319, కనిష్ఠంగా రూ.2,062 ధర పలికింది. నిబంధనల ప్రకారం 45కిలోలు తూకం వేసి విక్రయించారు. మార్కెట్లో ధరలు లభించని రైతులు టెండర్లకు వెళ్లకుండా నేరుగా విక్రయాలు సాగించారు.

**ఆర్ఎన్ఆర్@రూ.2,420**

జడ్చర్ల, మే 15 : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో ఆర్ఎన్ఆర్ రకం ధాన్యానికి క్వింటా రూ.2,420ధర పలికింది. బుధవారం బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌కు 6,559 క్వింటాళ్ల ఆర్ఎర్ఆర్ రకం ధాన్యం అమ్మకానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.2,420 ధర పలికింది. కనిష్ఠంగా రూ. 1,90 1, మధ్యస్తంగా రూ.2, 129 ధర లభించింది. అదేవిధంగా మార్కెట్‌కు 97క్వింటాళ్ల హంసరకం ధాన్యం రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.1969 ధర పలికింది. వేరుశనగ క్వింటాకు గరిష్ఠంగా రూ.5,920, కనిష్ఠంగా రూ.4,710, మధ్యస్తంగా రూ.5,760 ధరవచ్చింది. ఆముదాలు గరిష్ఠంగా రూ.5,54 6, మొక్కజొన్న క్వింటాకు రూ.2,274, జొన్నలు క్వింటాకు గరిష్ఠంగా రూ.4,677, రాగులు క్వింటాకు గరిష్ఠంగా రూ.2,902 ధర పలికినట్లు అధికారులు తెలిపారు.

**నవాబ్‌పేట మార్కెట్‌కు భారీగా ధాన్యం**

నవాబ్‌పేట, మే 15 : నవాబ్‌పేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు గత ఐదారు రోజుల నుంచి వరి ధాన్యం భారీగా వస్తోంది. ముఖ్యంగా ఆర్ఎన్ఆర్ ధాన్యానికి మార్కెట్‌లో మంచి ధర లభిస్తుండటంతో మండలంలో అధికంగా సన్నరకం ధాన్యాన్నే రైతులు అధికంగా పండించారు. బుధవారం ఒక్క రోజే మార్కెట్ యార్డుకు ఆర్ఎన్ఆర్ సన్నరకం ధాన్యం 20వేల 707 బస్తాలు వచ్చాయి. సన్నరకం ధాన్యానికి గరిష్ఠంగా క్వింటాకు రూ.2,507 ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. కనిష్ఠంగా రూ.1,912 ధర వచ్చినట్లు వివరించారు. దొడ్డు రకం ధాన్యానికి క్వింటాకు గరిష్ఠంగా రూ.2,058 ధర లభించినట్లు ఆయన వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి టెండర్లు వేసినట్లు తెలిపారు.

దేవరకద్ర మార్కెట్‌లో టెండర్లు వేస్తున్న వ్యాపారులు

# పారిశుధ్యంపై దృష్టి సారించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి నాయక్

• కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 15 : గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సాధించాలని కలెక్టర్ జీ రవినాయక్ ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా కొనసాగుతున్న కార్యక్రమాలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ సీజినల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పార్లమెంట్, స్థానిక సంస్థల, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికల పోలింగ్ సాఫీగా ముగిసిందని ఎన్నికలో పాలు పంచుకున్న అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఎన్నికల కౌంటింగ్ కూడా విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలల భవనాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. జిల్లాలో రైతుల నుంచి వరి ధాన్యం కొనుగొలు చేసి వెంటనే రవాణా చేయాల న్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారు లు సంబంధిత శాఖల అధికారులు ధాన్యం కొనుగోలుపై మానిటర్ చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశా లకింద ప్రభుత్వ పాఠశాలల్లో రిపేర్ పనులు, మౌలిక సదుపాయల కల్పన వెంటనే పూర్తి చేయాలని చెప్పా రు. ధరణిపోర్టల్ ద్వారా వివిధ మాడ్యూల్స్‌లో పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, వసతిగృహాల్లో మరమ్మతులు పాఠశాలలు ప్రారంభం కాకముందే పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీగుట్ట పాఠశాల తనిఖీ

పాలమూరు, మే 15 : మహబూబ్‌నగర్ టీడీగుట్ట ప్రభుత్వ పాఠశాలను బుధవారం సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు డా.మల్లయ్యభట్టు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మన ఊరు-మన బడి పథకం కింద టీడీ గుట్ట పాఠశాలలో చేపట్టిన వివిధ రకాల పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట డీఈవో రవీందర్, సమగ్ర శిక్ష అధికారులు సీఎం బాలుయాదవ్‌బైకాని, ఏఎం దుంకుడు శ్రీనివాస్, ఏఎస్‌సీ శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

నారాయణపేట, మే 15 : 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం 7నుంచి 10గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహ్మద్ రఫీ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 10గంటల వరకు సత్యసాయి ఫీడర్ కింద పర్మారెడ్డికాలనీ, అశోక్‌నగర్, బాబా కాలనీ, బీసీ కాలనీ, న్యూ గంజ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అదేవిధంగా ఎస్పీ బంగ్లా, కలెక్టర్ ఆఫీస్, ఆర్‌టీసీ కాలనీ, సత్యసాయి కాలనీ, టీచర్స్‌కాలనీ, బాపు నగర్ ప్రాంతాల్లో విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పేర్కొన్నారు.

## 'సొంత నిర్ణయాలు తీసుకోవడం తగదు'

మహమ్మదాబాద్, మే 15: సంగాయిపల్లిలోని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు ఎవరికి సమాచారం లేకుండా నిర్వహించడంపై గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలకు సంబంధించిన పెయింటింగ్, హౌస్ వైరింగ్, ప్రహరీ తదితర పనుల నిర్వహణపై మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు.

## మెరుగైన విద్య కోసం సర్కారు కళాశాలలో చేరండి

• ప్రభుత్వ కోఎడ్యుకేషన్ కళాశాల అధ్యాపకుల ప్రచారం

జడ్చర్లటౌన్, మే15 : మెరుగైన విద్యకోసం పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు సర్కారు కళాశాలలో చేరండంటూ జడ్చర్ల ప్రభుత్వ కోఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఇంటింటి ప్రచారం చేపట్టాతతరు. బుధవారం జడ్చర్ల మండలంలోని బూర్గుపల్లి, కావేరమ్మపేటలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కళాశాల అధ్యాపకులు కలిశారు. ప్రభుత్వ కళాశాలలో అందించే మెరుగైన విద్యపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కళాశాలలో అభ్యసించిన విద్యార్థుల ప్రతిభతోపాటు వారు ప్రస్తుతం ఉన్న పోజిషన్‌ను వివరించి సర్కారు కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, అధ్యాపకులు మోజస్, రఘురాం, రామకృష్ణగౌడ్, రాజు, సురేందర్‌గౌడ్, శ్రీదేవి, రాజేశ్ పాల్గొన్నారు.



విద్యార్థులను కలిసి అడ్మిషన్ తీసుకోవాలని కోరుతున్న అధ్యాపకులు

## రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచాలి

• డీఏవో జాన్ సుధాకర్

కోస్గి, మే 15 : రైతులకు నాణ్యమైన విత్తనాలు పెర్టిలైజర్ షాపుల వారు అందుబాటులో ఉంచాలని డీఏవో జాన్‌సుధాకర్ సూచించారు. బుధవారం గుండుమాల్‌లోని రైతు వేదికలో వానకాలం సన్నాహక సదస్సును వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కోస్గి, మద్దూర్ మండల ఫర్టిలైజర్ షాప్స్ యజమానులు హాజరయ్యారు. డీఏవో జాన్‌సుధాకర్ మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు సరిపడే యూరియా, డీఏపీలను స్టాక్ ఉంచుకోవాలని సూచించారు. వర్షాలు పడిన తర్వాతనే రైతులు విత్తనాలు విత్తుకోవాలన్నారు. అదేవిధంగా ఈనెల 24న పాలెంలో విత్తన మేళా ఉంటుందని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే ఉద్దేశంతో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వారి ఆధ్వర్యంలో అందిస్తున్నారని తెలిపారు. పంటల సమగ్ర సమాచారం గురించి శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తారని ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో రామకృష్ణ తోపాటు ఫర్టిలైజర్ షాపుల యజమానులు, రైతులు పాల్గొన్నారు.

గుండుమాల్‌లో మాట్లాడుతున్న డీఏవో జాన్ సుధాకర్

## దివ్యాంగులకు ట్యాబ్స్ పంపిణీ

విద్యార్థులకు ట్యాబ్స్‌ను పంపిణీ చేస్తున్న ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్

పాలమూరు, మే 15 : పాలమూరు విశ్వవిద్యాలయంలో బుధవారం దివ్యాంగులైన విద్యార్థులకు రూ.3.5లక్షల విలువు చేసే ట్యాబ్స్‌ను పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విద్యార్థులు ట్యాబ్స్ ఉపయోగించి సాంకేతికతను అందిపుచ్చుకొని ఈ పోటీ ప్రపంచంలో అందరితో సమానంగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్, డా.బషీర్‌అహ్మద్, డా.అంకం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పీయూలో క్యాంపస్ కనెక్ట్ యాప్ ప్రారంభం

క్యాంపస్ కనెక్ట్ యాప్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్

పాలమూరు, మే 15 : పాలమూరు విశ్వవిద్యాలయంలో జనసిస్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు లైబ్రరీలో మేనేజ్‌మెంట్ సిస్టం(క్యాంపస్ కనెక్ట్ యాప్)ను బుధవారం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ తమ చాంబర్‌లో క్యాంపస్ కనెక్ట్ అనే యాప్‌ను ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా లైబ్రరీలో ఎన్ని పుస్తకాలు ఉన్నాయి, ఏ పుస్తకం ఎవరి దగ్గర ఉన్నది అని స్టాక్ ఎంట్రీలో వివిధ పుస్తకాలు మొదలగు వివరాలన్నీ ప్రతి విద్యార్థికి ఖచ్చితమైన సమాచారం అందుబాటులో ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, లైబ్రరీ కోఆర్డినేటర్ అనురాధారెడ్డి, ప్రిన్సిపాళ్లు చంద్రకిరణ్, అంకం భాస్కర్, యాప్ రూపకర్త విక్రమ్‌రెడ్డి, నందిని తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కుంగ్‌ఫూలో శిక్షణ

సమ్మర్ క్యాంప్‌లో కరాటేను నేర్చుకుంటున్న విద్యార్థులు

పాలమూరు, మే 15 : మహబూబ్‌నగర్ పట్టణంలోని న్యూమోతీనగర్‌లోని ఆదిత్య హైస్కూల్‌లో విద్యార్థులకు బుధవారం కరాటే, కుంగ్‌ఫూ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవడం ద్వారా తమకు తాము రక్షించుకుంటూ పక్కవారిని రక్షించుకోవడం సమ్మర్ క్యాంప్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో భరత్, నరేశ్, మాస్టర్ గణేశ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు

నారాయణపేట, మే 15 : బాల్యవివాహాలను ప్రోత్సహించే తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని షీ టీం పోలీసులు బాలరాజు, షమీనా అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జనరల్ దవాఖాన వద్ద ప్రజలకు బాల్యవివాహాలు, ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియాలో వేధింపులు, ఫోక్సో, గృహహింస, భరోసా సెంటర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, విద్యార్థుల రక్షణ కోసం షీ టీమ్స్ పనిచేస్తున్నాయని, ఎలాంటి ఆపద సమయంలోనైనా షీ టీమ్ ఫోన్ 8712670398 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.

## ప్రతి విద్యార్థికి క్రీడలు అవసరం

నారాయణపేట టౌన్, మే 15 : ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్సింహులు అన్నారు. జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ స్టేడియంలో నెల రోజుల పాటు నిర్వహిస్తున్న అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో రాణించాలన్నారు. రానున్న రోజుల్లో క్రీడల్లో నారాయణపేట జిల్లాను ముందంజలో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ సమ్మర్ క్యాంప్ కోచ్ రమణ, కోచ్ శ్రీలత, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు బూర్గుపల్లిలో నాటక ప్రదర్శన

జడ్చర్లటౌన్, మే 15 : మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో శ్రీకృష్ణ కళా మండలి ఆధ్వర్యంలో గురువారం చిరుతల శ్రీమార్కండేయ విలాసం వీధి నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు నిర్వాహకులు కృష్ణయాదవ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. గ్రామీణ జానపద కళాకారులను ప్రోత్సహిస్తూ భావితరాలకు సంస్కృతి, సంప్రదాయ కళలను అందించేందుకు గానూ నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కళాకారులు, కళాభిమానులు, ప్రజలు హాజరై నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆసియా ఫెడరేషన్ గైనకాలజీ సదస్సుకు డాక్టర్ ప్రతిభ

మాట్లాడుతున్నా డాక్టర్ ప్రతిభ

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మే 15 : ఆసియా, ఓషియానా ఫెడరేషన్ ఆఫ్ ఆబ్జెస్టిట్రిక్స్ అండ్ గైనకాలజీ ఆధ్వర్యంలో నిర్వహించే అంతర్జాతీయ సదస్సుకు తాను వెళ్లనున్నట్లు సుశ్రుత ప్రజా వైద్యశాల ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ ప్రతిభ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ సదస్సు కొరియా దేశంలోని భూసాన్ నగరంలో ఈ నెల 16నుంచి 20 వరకు ఉంటుందన్నారు. దీనికి ఇండియా నుంచి ముగ్గురికి మాత్రమే ఆహ్వానం అందిందని, అందులో ముంబై, ఢిల్లీలోని ఇద్దరు గైనకాలజిస్టులతోపాటు తాను కూడా ఉన్నానన్నారు. సదస్సులో తాను ఈనెల 18వ తేదీన 'మహిళలకు ఊబకాయం వల్ల వచ్చే వ్యాధులు, మెడిసిన్స్ పాత్రపై' అంశంపై ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

నవాబ్‌పేట, మే15 : మండలంలోని తీగల్‌పల్లి గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల శివకుమార్(24) అనే యువకుడు తీవ్రగాయాలతో దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై అభిషేక్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తీగల్‌పల్లి గ్రామానికి చెందిన శివకుమార్, రుద్రారం కుమార్ కలిసి గత 12వ తేదీ రోజు తీగల్‌పల్లి గ్రామం నుంచి కుమార్ ద్విచక్రవాహనంపై జిల్లా కేంద్రానికి వెళ్లినట్లు తెలిపారు. అక్కడ వారి పని ముగించుకొని రాత్రి తిరిగి తీగల్‌పల్లికి